ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతమ్ రెడ్డి అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎందరో స్వాతం త్ర్య సమరయోధుల ప్రాణ త్యాగాల అనం తరం మనకు స్వాతంత్రం రావడం జరిగింది అన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక కాంగ్రెస్ పార్టీనే అన్నారు. ఆరోజు బ్రిటిష్ పాలన నుంచి భారతీయులను విముక్తులను చేయడానికి కాంగ్రె స్ పార్టీ ఏర్పడిందన్నారు. మళ్లీ ఇప్పుడు బ్రిటిష్ పాలనను తలపిస్తున్న బిజెపి పాలన నుంచి యావత్ భారత్ విముక్తులను చేయడానికి మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకట్రామిరెడ్డి, చీకటి చార్లెస్, కొపూరు శ్రీనివాసులు, జిల్లా నాయకులు చెప్పలి పుల్లయ్య, కుల్లాయప్ప, మధు రెడ్డి,మామిళ్ళ బాబు, ఖాదర్ ఖాన్, ఆనందు, లావణ్య ,ఆసిఫ్ ఖాన్ పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో: 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్ర గ్రంథాలయం, కడప నందు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి జాతీయ జండాను ఎగురవేశారు. ఆజాది కా అమృత్ మహెూత్సవ్ సందర్భంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న వారి జీవిత చరిత్రలకు సంబందించిన పుస్తకాల ప్రదర్శనను విద్యార్థులు తిలకించారు. అనంతరం వ్యాస రచన పోటీలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కొండాయపల్లి జడ్పీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు లు పావని, సుధారాణి, శ్రీదేవి, కె.శిరోమణి, విజయకుమారి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, యస్.అమీరుద్దిన్, లైబ్రేరియన్స్ పవన్, బాబ్జీ, సుబ్రమణ్యం, సురేష్, రాజ్ కుమార్, నవాబ్ జాన్, జేమ్స్, సిబ్బంది శ్రీనివాసులు, హరి, శేకర్ రెడ్డి, శ్రీను, సుబ్బమ్మ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కడప అంగన్‌వాడీ కేంద్రంలో

విశాలాంధ్ర-కడప : నగరంలోని మాసాపేటలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలం మనందరికీ స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిందని వాళ్లందర్నీ ఎప్పటికీ మనం గుర్తుపెట్టుకోవాలన్నారు. అనంతరం జెండా వందనం చేసి పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్త, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైడ్ బ్యాటరీ షోరూంలో జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం రాజా ఖాన్ బాగ్ మసీదు వద్ద వున్న ఎక్సైడ్ బ్యాటరీ షోరూం అధినేత సయ్యద్ నాయబ్ ఏర్పాటు చేసిన జెండాను యునైటెడ్ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసి యేషన్ (ఉమ) రాష్ట్ర అధ్యక్షులు షంషుద్దిన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షంషుద్దిన్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాలు, అలుపెరుగని శాంతియుత పోరాటాల ఫలితమే నేడు మనం స్వేచ్ఛగా జీవించ గలుగుతున్నామని నేడు వారందరిని స్మరించుకుంటూ స్వతంత్ర దినోత్సవం కుల మతాలకు అతీతంగా ప్రతి భారతీయుడు ఘనంగా జరుపుకునే పండుగ అని కడప నగరవాసులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జయాఉద్దిన్, షోరూం యాజమాన్యం అమీర్, రెహ్మాన్, అన్సర్, రఫి తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ప్రశంసాపత్రాలు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: దేవదాయ శాఖ అధికా రులకు రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ విజయ రామరాజు, జిల్లా అధి కారులు చేతుల మీదు గా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి, దేవదాయ శాఖ డీజీ గంగన్న, గండి ఆంజనేయ స్వామి అర్చకులు కేశవి స్వామి ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ విజయరామ రాజులు మాట్లాడుతూ జిల్లాలో చేస్తున్న సేవలను అధికారులను గుర్తించి వారికి ప్రశంసాపత్రాలను అందచేశామన్నారు. శంకర్ బాలాజి మాట్లాడుతూ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ అవార్డును అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం దేవస్థానంలో పనిచేస్తున్న పేద అర్చకుల కొరకు రూ.5వేలు అందచేయడం జరుగుతుందని, ధూప, దీప నైవేద్యాలకు కూడ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్, జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమారు తదితరులు పాల్గొన్నారు. అలాగే రెండు జిల్లాల ఈడీ డా.హనుమంత్ వెంకటసుబ్బయ్యకు స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్, కలెక్టర్ విజయరామరాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష్ శంకర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సంధ ర్భంగా ఈడి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కడప, అన్నమయ్య జిల్లా లో తన సేవలను గుర్తించిన అధికారులు తనకు అందచేయడం గర్వంగా ఉందన్నారు.

రెపరెపలాడిన మువ్వల జెండా

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: 77వ స్వాతంత్ర దినోత్స వం పురస్కరించుకొని మండలంలో ప్రభుత్వ ప్రైవే టు కార్యాలయాల లో మం గళవారం మువ్వల జెండా వాడ వాడలా రెపరెపలాడింది లకిరెడ్డి పల్లె కోర్టు ఎంపీడీవో కార్యాల యం తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ వ్యవసాయ వెలుగు గృహనిర్మాణ కార్యాలయాల్లో అధికా రులు జెండాను ఎగరవేసి వందనం చేశారు .ఏపీ మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి విద్య విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని స్వాతంత్ర సమరయోధుల గురించి వివరించారు .అనంతరం విద్యార్థులచే పిరమిడ్లు చేశారు .అందరినీ ఆకట్టుకున్నాయి అలాగే శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి కమ్యూనిటీ ఆసుపత్రి డాక్టర్ నీలోఫర్ బేగం జండాల ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధుల గురించి ప్రసంగించారు.

మతోన్మాదుల నుండి దేశాన్ని కాపాడుకుందాం!

జాతీయ జెండా ఆవిష్కరణలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర- కడప రూరల్ : జెండా ఆవిష్కరణ అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ బిజెపి దాని మాతృ, మత ఉగ్రవాద సంస్థ ఆర్ఎస్ఎస్ దాని జన్మస్థలమైన నాగపూర్‌లో బిజెపి అధికారంలో వచ్చేవరకు జాతీయ జెండానే ఎగరవేయలేదు. అలాంటి బిజెపి దాని అనుబంధ సంస్థలు ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ లాంటి మత ఉన్మాద సంస్థలు దేశభక్తి గురించి మాట్లాడుతూ ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగా అని నినాదమిస్తూ జాతీయ జెండా సిగ్గుపడేలా దేశభక్తిని నటిస్తున్నారని విమర్శించారు. మహిళను భరతమాతగా చూసుకునే దేశంలో మణిపూర్ సాక్షిగా మహిళలను నగ్నంగా నగర వీధుల్లో ఊరేగిస్తూ మర్మాంగాలను తాకుతూ అడ్డు వచ్చిన అన్నా తమ్ముళ్లను తండ్రిని చంపి ఒకరి తర్వాత ఒకరు అత్యాచారం చేసి భరతమాతను ఉరి తీయడానికి ఉసిగొల్పిన మతాల మధ్య తెగల మధ్య చిచ్చులు పెట్టి మణిపూర్ మంటల్లో కాలిపోతుంటే రాక్షసానందం పొందిన మత ఉన్మాదులు దేశభక్తి గురించి మాట్లాడడం హాస్యాస్పదమని ఎద్దేవాచేశారు. బిజెపి చేస్తున్న అరాచక పాలనను దేశ ప్రజలంతా గమనిస్తున్నారని మాత పునాదుల మీద కట్టిన బిజెపి ప్రభుత్వ గోడలు కూలిపోయే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట శివ, సుబ్రహ్మణ్యం, బాదుల్లా, గంగా సురేష్, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, సిపిఐ నగర నాయకులు మద్దిలేటి, భాగ్యలక్ష్మి, మల్లికార్జున, సావంత్ సుధాకర్, మునయ్య, విద్యార్థి నాయకుల వలరాజు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-పులివెందుల: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని డిఎస్పీ వినోద్‌కుమార్, సీఐ రాజులు పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా కడపలో మంగళవారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో వారు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారు మాట్లాడుతూ త్యాగధనుల స్ఫూర్తితో సమాజ పురోభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తామ న్నారు. పులివెందుల నుంచి ప్రశంసాపత్రాలు అందు కున్న వారిలో ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, కానిస్టేబుల్ శివమహేష్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య ఉన్నారు.

లింగాలలో: లింగాల ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న సురేంద్ర నాథ్‌కు జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఆ మేరకు కడప జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా మంత్రి రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టరు విజయరామరాజు, సీఈఓ సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు. ఈ సంద ర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రశంసాపత్రం లభించడం సంతోషం గా ఉందన్నారు. దీంతో విధుల నిర్వహణ పట్ల మరింత బాధ్యత పెరిగిందన్నారు. లింగాలలో గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంటుగా పనిచేస్తున్న పుల్లమ్మకు జిల్లాస్థాయిలో ప్రశంసాపత్రం కలెక్టరు చేతులమీదుగా అందుకున్నారు. మండల స్థాయిలో ఎంపీడీఓ సురేంద్రనాథ్ గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి మెమెంటో అందించి సత్కరించారు. సెక్రటరీ జ్యోతి, మురారిచింతల, పార్నపల్లె సచివాలయాలల్లో డిజిటల్ అసిస్టెంట్లు గా పనిచేస్తున్న పృథ్వీ, వలిలకు వీఆర్వో బాబాఫకురుద్దీన్, వెలిదల్ల సర్వేయర్‌గా పనిచేస్తున్న రాజశేఖర్‌కు, బోనాల సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నళిని, కామసముద్రం సచివాల యంలో ఇంజనీరు అసిస్టెంటు నవీన్, పెద్దకుడాల సచివాలయం లో వీహెచ్ఏ చంద్రకళ, ఇప్పట్ల సచివాలయంలో ఏఎన్ఎమ్ స్వర్ణలత, కోమన్నూతల సచివాలయంలో మహిళా పోలీస్ రాధ, లింగాల సచివాలయం జెఎల్ఎమ్ రియాజ్‌లను సత్కరించారు. సన్మాన గ్రహీతలు ప్రజలకు మరిన్ని సేవలందించాలని కోరారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకుందాం

సమరయోధుల త్యాగాలను మరువలేం: వ్యాపారవేత్త కల్లూరు గంగాధర్‌రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుల త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రముఖ వ్యాపారవేత్త, ట్రాన్స్‌పోర్టు అధినేత కల్లూరు గంగాధర్‌రెడ్డి (కెఓఆర్) పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో విద్యార్థులు, యువత కీలకం కావాల్సి ఉందన్నారు. తెల్లదొరల పాలనపై మహనీయులు సలిపిన పోరాట ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆయన గుర్తుచేశారు. వారి ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. కళాశాలకు సంబం ధించి ప్రతి ఏటా ఉత్తమ మార్కులు సాధించిన విద్యా ర్థులకు రూ.10 వేలు వంతున నగదు ప్రోత్సాహం అందజేస్తానని ఆయన సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. గ్రూపుల వారీగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ అవకాశం ఉంటుందన్నారు. కళాశా ల లెక్చరర్ దీప కూడా రూ.వెయ్యి ప్రోత్సాహక నగదు బహుమతి అందజేస్తాన ని ప్రకటించారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపల్ త్రివిక్రమ్ రెడ్డితో కలిసి ఆయన జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం జరిగింది.

బెటాలియన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సిద్దవటం : 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బెటాలియ న్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 11 వ బెటాలియన్ కమాండెంట్ ఎస్.శ్రీనివాస రావు హాజరయినారు. తదనంతరం 11 వ బెటాలియన్‌లోని ఆఫీసర్స్, సిబ్బంది ఆఫీస్ స్టాఫ్‌కి సేవా పతకం కమాండెంట్ చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాలు చేయడం వలన ప్రాణాలు అర్పించడం వల్ల మనము స్వేచ్ఛగా జీవిస్తున్నామని అలాంటి వారిని మరువకుండా వారిని స్ఫూర్తిగా తీసుకోని ముందుకు నడవాలన్నారు. దేశ భక్తి కలిగి ఉండాలని అవసరమైతే దేశం కోసం ప్రాణాలు త్యాగం చేయాడానికి సిద్దంగా ఉండాలని చెప్పినారు. ఈ కార్యాక్రమంలో కమాండెంట్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ కమాండెంట్లు వి. కేశవ రెడ్డి, వి జయ ప్రసాద్, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగఫలమే నేడు మనం స్వతంత్రంగా బతుకుతున్నామని దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన సమరయోధుల దీక్ష దక్ష ఫల మనమంతా స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గంగపేరూరు సర్పంచ్ కూండ్ల ఓబుల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఒంటిమిట్ట మండలంలోని గంగపేరూరు సచివాలయంలో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం స్వీకరించారు. అనంతరం చిన్నకొత్తపల్లె గ్రామంలో పాఠశాలలో జెండాఎగురవేసి వందనం స్వీకరించి పిల్లలకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శివాని, సచివాలయం మహిళా పోలీసు స్వాతి, వీఆర్ఓ నిఖిత, వైస్ ప్రెసిడెంట్ రాజా, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంఘీభావ ర్యాలీ

విశాలాంధ్ర - కమలాపురం : నగరం లోని శ్రీ పొట్టి శ్రీరాములు వీధిలో నివసిస్తున్న ఆర్యవైశ్యులు నాయకులు సభ్యుల ఆధ్వర్యంలో 77 వ స్వాతంత్ర్య దినోత్సవం పునస్కరించుకొని ప్రతి ఒక్కరూ జాతీయ జెండా చేత పట్టి కమలాపురం గ్రామ చావిడి వద్ద నుంచీ పురవీధుల్లో నగర పంచాయతీ కార్యాలయంలో ఉన్న గాంధీ విగ్రహం వరకు స్వాతంత్ర్య దినోత్సవ నినాదాలు చేస్తూ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.

ఎస్పీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

విశాలాంధ్ర- కడప : జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కడప జిల్లా ఎస్పీ కె.కె.ఎన్ అన్బురాజన్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌లు యు.వెంకటకుమార్, రాజా ప్రభాకర్, ఎస్.ఐలు, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గోన్నారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి: చైర్మన్ హర్షవర్ధన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావ దంలో ప్రాణాలు సైతం అర్పించిన మహనీయుల త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎర్రగుంట్ల ప్రాంతంలో ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాల యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర్య భారతదేశం ఎంతో అభివృద్ధి సాధించిందని గుర్తుకు చేశారు. అంతకుముందు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా పోలీసుస్టేషన్ వద్ద సీఐ ఈశ్వరయ్య, ఎక్సైజ్ స్టేషన్ వద్ద సీఐ సురేష్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డా.నాగార్జున, కలమల్ల పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ సంజీవరెడ్డి, నిరాశ్రయుల ఆశ్రమం వద్ద నిర్వాహకురాలు ఎలిజబెత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏఓ త్రిమూర్తి రెడ్డి, విద్యుత్ కార్యాలయం వద్ద ఏడీ నరసింహారెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. ఇక్కడి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రైవేటు కార్యాలయాల వద్ద ముువ్వెన్నల జెండా రెపరెపలాడింది. వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏఓ శ్రీకాంత్‌రెడ్డి, ఇక్కడికి సమీపంలోని ఆర్టీపీపీలో, వార్డు, గ్రామ సచివాలయాల వద్ద మువ్వన్నెల జెండా ఎగురవేశారు. సీపీఐ కార్యాలయం వద్ద, వైసీపీ, టీడీపీ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్

విశాలాంధ్ర-సిద్దవటం : ఎందరో మహాను భావుల త్యాగాల ఫలితమే భారత దేశానికి స్వాతం త్ర్యం వచ్చిదని సిద్దవటం కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ అన్నారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని మట్లి రాజుల కోటలో మంగళవారం జడ్జి శ్రీనివాస కళ్యాణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశానికి 77వ స్వాతంత్ర్యం వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. ప్రాచీన కట్టడాల్లో జాతీయ జెండా ఎగురవేయాలన్న కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా పురాతత్వ సర్వేక్షణ శాఖ ఆధ్వర్యంలో మట్టి రాజుల కోటలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్జి శ్రీనివాసకళ్యాణ్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ సర్వేయర్ పణీంద్ర న్యాయవాదులు, పురావస్తు శాఖ సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

100 అడుగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శివాలయం వద్ద ఏర్పాటుచేసిన 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే రాచమ ల్లు ప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా అక్కడికి విచ్చేసిన విధ్యార్థులకు స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానేతల గురించి వివరించారు. దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న జవాన్ల విధులను ఎమ్మెల్యే కొనిఆడారు. ఎందరో వీరుల త్యాగఫలం ఈ స్వాతం త్ర్యం అన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖలలో పనిచేస్తున్న కొందరికి ప్రశంసాపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మీదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయి పంచిపెట్టారు. దేశమాత స్వేచ్ఛకోరి తిరుగుబాటు చేసిన మహనీయులు త్యాగాలను స్మరించుకున్నారు. పట్టణంలో జరిగిన కార్యక్రమాలల్లో మున్సిపల్ చైర్మన్ డాక్టరు వరప్రసాద్, కౌన్సిలర్లు, ప్రభుత్వం,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డు కార్యాలయంలో: స్థానిక మార్కెట్‌యార్డు కార్యాలయంలో మంగళవారం చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసీపీ సీనియర్ నాయకు డు వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతర దేశ సరిహద్దులలో విశిష్ట సేవలంది పదవీ విరమణ పొందిన విశ్రాంత సైనికులు శివశంకర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, రాజ, శంకర్, నారాయణ, ప్రతాప్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్నేహితఅమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో: స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి దేశం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు, పోరాట పటిమను వివరించారు. కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ మైనార్టీ కన్వీనరు పెదదేపి బాషా, మండల నాయకుడు తిరుపాల్‌రెడ్డి, నాయకులు గోగుల రమేష్, శంకర్, బాబు, నాయక్,శివ ధనుష్‌లు పాల్గొన్నారు.

మానవత సంస్థ కార్యాలయంలో: స్థానిక మానవత సంస్థ కార్యాలయంలో మంగళవారం 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ ఉన్నత, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చూపి 12 మందివిద్యార్థులకు మానవత చేయూతనందించింది. ఒక్కో విద్యార్థికి రూ.116లు నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రాలను అందజేవారు. చైర్మన్ నంబూరు సుబ్బ రాయుడు జరిగిన సమావేశంలో చైర్మన్ డివి కొండారెడ్డి, కార్యదర్శి, కోశాధికారులు చంద్రశేఖర్‌రెడ్డి, హరిశ్చంద్రారెడ్డి, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, సభ్యులు కెసివి సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, కృష్ణమూర్తి, శంవకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయాలల్లో: పట్టణ పరిధిలోని అన్ని వార్డు గ్రామ సచివాలయ కేంద్రాలలో మంగళవారం పంద్రాగస్టు వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయి పంచిపెట్టారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర గురించి వక్తలు వివరించారు.

జెఎన్‌టియు కళాశాలలో: స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళశాలలో ప్రిన్సి పల్ వసుంధర ఆధ్వర్యంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ ఎంతో మంతి త్యాగధనుల పోరాటం ఫలితంగా మనం దరికీ స్వేచ్ఛా స్వాతంత్ర్య లభించిందన్నారు. విద్యార్థులం దరూ మహనీయుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశ సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సూర్యనారాయణరెడ్డి, అధ్యాపకులు,పాల్గొన్నారు.



ఫుడ్‌టెక్నాలజీలో: స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టరు ఎమ్ఎస్ బేగ్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహనీయులు, త్యాగధనులు పోరాట పటిమను వివరించారు. విద్యార్థులు జాతీయగీతం ఆలపించారు. కార్యక్రమంలో సిస్టెంటు ప్రొఫెసర్ నివేదిత, ఫిజికల్ డైరెక్టరు రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాక్ భవనంలో: పులివెందుల పట్టణ పరిధిలోని న్యాక్ భవనంలో ఏడీ రాకేష్ ఆధ్వర్యంలో భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయజెండాను ఆవిష్కరించి మిఠాయి పంచిపెట్టారు.

లింగాలలో: లింగాల మండల వ్యాప్తంగా మంగళవారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలపై జాతీయజెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమాదేవి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, స్టేషన్‌లో ఎస్ఐ హృషికేశవరెడ్డిలు త్రివర్ణ పతాకాన్ని ఎగువేశారు.

వేంపల్లెలో: వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథరెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, నామా వినయ్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గౌతమ్ ప్రైవేటు ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో ఆకట్టు కున్నారు. వారు ఆలపించిన దేశభక్తి గీతాలు సభికులను అలరించాయి. అంతకు ముందు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో పాటు స్థానిక మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పట్టణంలో జాతీయ పతాకాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోదుల త్యాగాలను గుర్తుకు చేసుకున్నారు. పాఠశాలలో సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రఘురామిరెడ్డి, మానవత ప్రతినిధులు జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, కల్లూరు గంగాధర్‌రెడ్డి, తోట శ్రీనివాసులు రెడ్డి, యాపరాల సాంబశివారెడ్డి, రామమోహన్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిచే ప్రశంసాపత్రం అందుకున్న మల్లికార్జునరెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలోని పేరేడ్ గ్రౌం డ్స్ న ందు భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళ వారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూల పు సురేష్, జిల్లా కలెక్టర్ విజయ రామరాజు, జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ చేతుల మీదుగా జిల్లా ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసర్ వి.మల్లికార్జునరెడ్డి విశిష్ట సేవా పత్రం అందుకున్నారు. అనంత రం ఇన్‌చార్జి మంత్రి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల విశిష్టతను స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను వివరించారు. కాగా విశిష్ట సేవా పత్రం అందుకున్న ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసర్ వి.మల్లి కార్జునరెడ్డిని పలువురు అభినందించారు.

ఘనంగా జెండా పండుగ

విశాలాంధ్ర - చెన్నూరు : చెన్నూరులో జెండా పండుగ ను ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాల యంలో తహసిల్దార్ పఠాన్ అలీ ఖాన్ జెండాను ఎగరవేసి వందనం గావించారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కళ్యాణ్ పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యం లో మరియు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ఎంపీడీవో సురేష్ బాబు ఆధ్వర్యం లో జెండా పండుగ ను ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక ఎంపీటీసీ లు సర్పం చు లు నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. అలాగే కొండపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మరియు రాచినాయపల్లి గ్రామంలో సర్పంచ్ సొం తం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జెండా పండుగను చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), పెనుమూరు రఘురామిరెడ్డి, ఎంపీటీసీ నాగిరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ వారిష్, శ్రీనివాసరాజు, ప్రదీప్ రెడ్డి, ఉమా రెడ్డి, చంద్రారెడ్డి, వార్డు సభ్యులు ఓబుల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, బాబు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు నగదు పరస్కారం

విశాలాంధ్ర-పులివెందుల: వేముల జెడ్పీ ఉన్నత పాఠశాల లో 77వ స్వాతం త్ర్య దినోత్సవం సంద ర్భంగా పదో తరగతి లో ప్రతిభ చూపిన 10 విద్యార్థులకు ఎంపీపీ చల్లా గంగాదేవి చేతుల మీదుగా నగదు పరస్కారం అందజేశారు. ఈ సందర్భం గా జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతనం కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర డైరెక్టరు మరకా శివకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బయపురెడ్డి, వైసీపీ మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డిలు స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను వివరించారు. అనంతరం విశ్రాంత సైనికులు కర్నా సుబ్బారెడ్డి, మేడా గోపాల్, ప్రతాప్, బ్రహ్మానందరెడ్డిలను సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధు లు తదితరులు పాల్గొన్నారు.

అరుణ్‌ప్రసాద్‌కు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : 77వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని నగరంలోని స్థానిక విద్యుత్ భవన్ నందు పలువురు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను, అవార్డులను పర్యవేక్షక ఇంజనీర్ ఎస్.రమణ మంగళవారం అందజేశారు. వల్లూరు మండలం లోని తప్పెట్ల డిస్ట్రిబ్యూషన్ నందు పనిచేస్తున్న కె.అరుణ్ ప్రసాద్‌కు ఉత్తమ ఏఎల్ఎం అవార్డు లభించింది. సూపరింటెండెంట్ ఇంజనీర్ రమణ చేతు ల మీదుగా అరుణ్‌ప్రసాద్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, చిత్తశుద్ధితో పనిచేసి విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకొస్తానని ప్రసాద్ తెలిపారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని శిల్పారామంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పరిపాలనాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. స్నాక్స్ అండ్ స్పోర్ట్స్ (స్నాక్ స్పోర్ట్ , రాణితోపు ఎదురుగా ఫిష్ ఆంధ్ర వెనకాల) వారి సహకారంతో యువరాజ డ్యాన్సింగ్ స్కూల్, పులివెందుల మాస్టర్ యువకిషోర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. నమఃశివాయా! ఓం నమఃశివా యా, వందే మాతరం వందేమాతరం అంటాం అందరం, సెలయేళ్ళు పాడు తుంటే ఓ పిల్ల ఎరగులూగుతుండే లోలోన, గోకుల కృష్ణ గోపాల కృష్ణ మాయలు చాలయ్యా, గణపతి బప్పా మోరియా, ఉరుముల రమ్మంటినే మెరుపుల రమ్మంటినే ఓ బావో, రా నువు కావలయ్యా నువు కావాలి రా రా రా,ఏ అదిరే స్టైలయ్యా పగిలే స్వాగయ్యా యుఫోరియా నా ఏరియా ఎయ్ భోళా మానియా,నువ్వు విజిలేస్తే ఆంధ్రా సోడాబుడ్డి, ఓ జమ్ జమ్ జమ్ జమ్ జజ్జనకా తెల్లార్లు ఆడుదాం తైతక్క నృత్య ప్రదర్శలను ప్రేక్షకులను రంజింపజేశాయి.

పీస్ స్కూల్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఎస్బిఐ కాలనీలో ఉన్న పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ హైస్కూల్లో 77వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆ స్కూల్ చైర్మన్ సయ్యద్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం గురించి వ్యాసరచన పోటీలను నిర్వహించిన స్కూల్ చైర్మన్ సయ్యద్ గౌస్ పీర్ ను అభినందించారు. అలాగే స్కూల్ చైర్మన్ సయ్యద్ గౌస్ పీర్, స్వతంత్ర సమరయోధుల చేసిన సేవలను కొని యాడారు. వ్యాసరచన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక చిన్న చౌక్‌లోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కడప సిటీ డైరెక్టర్ ఎం వివేకా నంద రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు దేశాన్ని బట్టి పట్టి పీడిస్తున్న లంచగొండితనం ఉగ్ర వాదం ప్రాంతీయ భావాల నుంచి విముక్తి చేసిన రోజు దేశం అభివృద్ధి చెందుతుం దన్నారు. గౌర వందనం చేసి మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, త్యాగ నిరతిని కొనియా డారు. మహనీయు లను ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రిన్సి పాల్ పి హరికృష్ణ ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో సంధ్యా రెడ్డి, ఓబుల్ రెడ్డి, వేణు గోపాల్, పిఈటి జై చంద్ర లక్ష్మయ్య,నాగార్జున, పాల్గొన్నారు.

ఘనంగ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధి లోని గ్రామాల వారీగా ప్రభుత్వ కార్యాలయా లలో, గ్రామ సచివాలయాలలో ఘనంగా స్వా తంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ వీరనారాయ ణరెడ్డి చేతులమీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీడీఓ వెంగమునిరెడ్డితో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మెన్ నారాయణ, సర్పంచ్ రామయ్యతో కలిసి జెండాను ఆవిష్కరించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మూర్తి ఉపాధ్యాయులు కలిసి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు, విధ్యాకమిటీ చైర్మన్ సునీత, ప్రైవేటు విద్యాసంస్థలో కూడ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘణంగా నిర్వహిం చారు. రెవెన్యూ కార్యాలయం లో డిప్యూటీ తహసీల్దాన్ జాన్సన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ విద్యాసాగర్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ సిబ్బందితో కలిసి జెండాను ఆవిష్కరించారు. వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యాజమాన్యం విధ్యార్థులతో కలిసి జాతీయజెండా ర్యాలీ నిర్వహించారు.

మహిళలకు రక్షణ చట్టాలు తీసుకురావాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో హెరాచిమిన్ భవన్లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి జి. చంద్ర హాజరై మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు స్వేచ్ఛ సమానత్వము లేకుండా పోయింది ఎక్కడ చూసినా మానభంగాలు హింస జరుగుతున్నాయి. బిజెపి ప్రభుత్వము మతకలహాలు రేపేందుకు ఎక్కడ చూసినా ఆడపిల్లల మీద ఆడవారి మీద మానభంగాలు జరుగుతుంటే నిమ్మకు నీరు ఎత్తకుండా చూస్తూ ఉంది. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించారు. ఆ సంఘటనను చూసిన ప్రపంచ దేశాలు గగ్గోలు పెడుతున్న మన ప్రధానమంత్రి చర్య తీసుకోకపోవడం మగ జాతికే అవమానకరం. పార్లమెంట్లో 33% రిజర్వేషన్ కొరకు మహిళలు ఎన్ని ఉద్యమాలు చేసినా మతాన్ని జీర్ణించుకొని ఉన్న పురుష నాయకులు సమర్ధించడం లేదు. ఆడవారిని కాపాడలేని చట్టాలు ఎన్ని ఉన్నా లాభం లేదు. ప్రభుత్వ దోషులను శిక్షించే భయానక చట్టాలు తెస్తే కానీ ఆడవాళ్లకు రక్షణ ఉండదు. ఆడవాళ్లు అర్ధరాత్రి ఒంటరిగా భయం లేకుండా తిరగ గలిగిన నాడే నిజమైన స్వాతంత్రము వచ్చినట్లని మహాత్మా గాంధీ అన్నారు. ఈరోజు నుంచి అయినా మహిళలకు స్వేచ్ఛ సమానత్వం కావాలి రావాలని కోరుకుంటున్నామన్నారు. అన్ని రంగాలలో మహిళలు పనిచేస్తున్నారు కానీ ఎక్కడ చూసినా వారికి రక్షణ లేకుండా భయముతో పనిచేస్తున్నారు. మహిళలంతా చేరి ఏకమై మీ స్వేచ్ఛ సమానత్వము మీ అధికారాల కోసం మహిళల తరఫున పనిచేయాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బషీరున్నిసా, ఏరియా నాయకులు కడప ఎస్.మున్ని, విజయ, భాగ్యలక్ష్మి, బద్వేల్ ఏరియా కార్యదర్శి విజయమ్మ, పోరుమామిళ్ల ఏరియా కార్యదర్శి విశ్వాసమ్మ, లతా, లక్ష్మి, మైదుకూరు ఏరియా కార్యదర్శి రవణమ్మ, లక్ష్మిదేవి, ఒంటిమిట్ట కొండమ్మ, ప్రొద్దుటూరు ప్రమీల, ఆశ అధ్యక్షురాలు సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని బి.కే.యం విధి సర్కిల్ లో 77వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని కడప కార్పొరేషన్ స్వర్ణకారుల సంఘం ప్రెసిడెంట్ పి.అహ్మద్ ఖాన్ అక్రమ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సంగ సేవకులు గౌరవాధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ సంఘం హానరబుల్ ప్రెసిడెంట్ డి హిదాయత్ అలీ ఖాన్, గౌరవ అధ్యక్షుడు మహేష్ ఆచారి, వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మయ్య, సెక్రెటరీ ముజీబ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారతదేశం స్వతంత్రానికి, ప్రతి ఒక్క భారతీయుడు ఎన్నో త్యాగాలు చేసి, భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చా రన్నారు.

ఉత్తమ కమీషనర్‌గా జగన్నాథ్

మరింత బాధ్యత పెంచిందన్న పగడాల

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల నగర పంచాయతీ కమీషనర్ పగడాల జగన్నాథ్ మంగళవారం రాష్ట్ర పురపాలిక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్ చేతుల మీదుగా ఉత్తమ మున్సిపల్ కమీషనర్ అవార్డును అందుకున్నారు. కడపలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జగన్నాథ్‌కు ఈ గౌరవం దక్కింది. కాగా స్థానిక కమీషనర్ అవార్డు అందుకోవడం పట్ల అధికార పార్టీకి చెందిన కోకోకోలా గౌస్, దాసరి నారాయణరెడ్డి, పెన్నా రశీద్, మోపూరి ప్రశాంత్‌తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యాలయ అధికారులు, సిబ్బంది కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్నాథ్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి ప్రోత్సాహకాలు మరింత బాద్యతను పెంచు తాయని గుర్తుచేశారు. విధి నిర్వహణలో ప్రజాసేవకు పునరంకితమవుతానని ఆయన స్పష్టం చేశారు.

టీడీపీ నేత వాహణానికి నిప్పు

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని తాళ్లప్రొద్దుటూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్రియాశీల నేత వేల్ల గోవర్ధన్‌రెడ్డికి చెందిన బొలేరో వాహణంను సోమవారి రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మంటలను గమనించిన తల్లి కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు వచ్చి మంటలను ఆర్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్‌రెడ్డి మంగళవారం సంఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం బాధితునితో కలిసి పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని కొండాపురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శన్ ప్రసాద్, తాళ్ల ప్రొద్దుటూరు ఎస్ఐ మోహన్‌లను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడ బాధితునికి చెందిన చీని చెట్లను కూడ నరికివేయడం జరిగిందని, మళ్లి ఇలాంటి ఘటన జరిగిందని వివరించారు. కేసు నమోదు చేసి చర్యలు తీసు కోవాలని, మళ్లి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాణ కార్యదర్శి జంబా పురం రమణారెడ్డి, కృష్ణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, గోరుశెట్టి బాబు, అరుణ్‌కుమార్ రెడ్డి, రమణారెడ్డిలు పాల్గొన్నారు.

మోడీ విధానాలను తిప్పికొడదాం: సీపీఐ

విశాలాంధ్ర-పులివెందుల: దేశ సమైక్యతకు భంగం కలిగిస్తున్న ప్రదాని మోదీ విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు పిలుపునిచ్చారు. భారత దేశ 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరిం చుకుని ఆయన బిజెపి దాని మాతృ, మత ఉగ్రవాద సంస్థ ఆర్ఎస్ఎస్ దాని జన్మస్థలమైన నాగపూర్ లో బిజెపి అధికారంలో వచ్చేవరకు జాతీయ జెండానే ఎగరవేయలేదన్నారు. అలాంటి బిజెపి దాని అనుబంధ సంస్థలు ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్ లాంటి మత ఉన్మాద సంస్థలు దేశభక్తి గురించి మాట్లాడుతూ ఘర్ ఘర్ తిరంగా హార్ ఘర్ తిరంగా అని నినాదమిస్తూ జాతీయ జెండా సిగ్గుపడేలా దేశభక్తిని నటిస్తున్నారని విమర్శించారు. బిజెపి చేస్తున్న అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని మత పునాదుల మీ ద కట్టిన బిజెపి ప్రభుత్వగోడలు కూలిపోయే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు.

ఉత్తమ సేవ అవార్డు అందుకున్న ఎస్సై

విశాలాంధ్ర - చెన్నూరు : స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా పోలీస్ యంత్రాం గంలో పనిచేస్తున్న ప్రజలకు సేవలు అందించిన ఎస్సై శ్రీనివాసుల రెడ్డికి ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప కలెక్టర్ విజయరామరాజు, జిల్లా ఎస్పీ అన్బు రాజన్, చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రశంస పత్రాన్ని కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీఅన్బు రాజన్ చేతులు మీదుగా అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలియజేశారు.

జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు ప్రశంస పత్రాలు బహూకరణ

1

2

3

4

5

6

7

1 - ఉత్తమ అధికారిగా జీఎంసి రిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. సురేఖ
2 - ఉత్తమ అధికారిగా వైద్య విధాన పరిషత్ జిల్లా కో-ఆర్డినేటర్ గా డాక్టర్.వై.హిమదేవి
3 - ఉత్తమ అధికారిగా జిజిహెచ్ రిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. రమాదేవి
4 - ఉత్తమ అధికారిగా జిల్లా ఆడిసినల్ వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్.ఖాదర్ వల్లి
5 - ఉత్తమ అధికారిగా కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ కె. నాగరాజు
6 - ఉత్తమ జిల్లా అధికారిగా సమగ్ర శిక్ష ప్రోగ్రామ్ జిల్లా అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి
7 - ఉత్తమ జిల్లా వ్యవసాయ అధికారిగా కె. నాగేశ్వర్ రావు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మైదుకూరు: సిపిఐ ఆధ్వర్యం

లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుక లను స్థానిక వీణ విజయరామరాజు కాలనీలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజ రైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్స రాలు అయినా దేశంలో పేదల బ్రతుకులు ఏమీ మారలే దన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్లకు కార్పొరేట్ పరిసి గులాం చేస్తున్నారని పేదలకు కూడు గూడు ఆరోగ్యం కోసం పోరాటం చేయక తప్పదంలేదన్నారు. కేంద్రంలో బిజెపిపై, దానికి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం ను గద్దె దించ దానికి మరో స్వాతంత్ర్య పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి శ్రీరాములు, బివి శీను, పి.భాస్కర్, పవన్, బాలాజీ, పివి రమ ణమ్మ, వసంత, లక్ష్మయ్య, రాజేష్, సాలమ్మ, రాణి, బషీరున్నిసా, జయమ్మ,మరియమ్మ పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో: మైదుకూరు మున్సిపల్ ఆఫీస్ నందు ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మున్సిపల్ ఛైర్మెన్ మాచనూరు చంద్ర పాల్గొని జండా వందనం చేసినటువంటి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాగా చదివి ప్రయోజకులు అయ్యి తల్లితండ్రులకు, దేశానికి మంచి పేరు

తేవాలన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీమన్నారాయణ,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ షరీఫ్, కో అప్షన్ సభ్యులు, వార్డ్ కౌన్సిలర్స్, వార్డ్ ఇంచార్జ్ లు,మున్సిపల్ కమీషనర్ రంగా స్వామి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

వల్లూరులో: మండల కేంద్రంలోని యాదల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ

వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ వంకదారి ఆంజనేయులు జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులు అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి గాంధీ సెంటర్లో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠశాల నందు విద్యార్థులు నృత్యాలు చేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏవో ఉత్తమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలి హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని గీతాంజలి హైస్కూల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంధర్భంగా విధ్యార్ధిని, విధ్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేశధారణలో ఆకట్టుకోవడమే కాకుండా స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు ఘనంగా నివాళులు

అర్పించారు. కరస్పాండేట్ శివ రామిరెడ్డి మాట్లాడుతూ 77వ స్వాతంత్ర్య దినోత్స వం సంధర్భంగా విధ్యార్థిని, విధ్యార్థులచే స్వాతం త్ర్య సమర యోధుల వేశధారణలో భారతమాత వేశధారణలో తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయని తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో : పట్టణంలోని వైఎంఆర్ కాలనీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్యకేంద్రం ఆవరణంలో ఏర్పాటుచేసిన త్రివర్ణ పతాకాన్ని వైద్యాధికారిణి ఎస్.హిమబిందు, ఎస్ఐఆర్డీ సొసైటీ ప్రెసిడెంట్ ఎంవీ సుబ్బారెడ్డిలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సెక్రటరీ (ఏఎన్ఎం) జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ వద్ద జెండా ఆవిష్కరణ : 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరాములపేటలోని ప్రెస్‌క్లబ్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ళలో: ఆల్ ఇండియా రోమన్ రైట్స్ అసోసియేషన్ చీఫ్ ఆఫీసు నందు భారత స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా వందనము ఇక్కడ జరిగింది. కర్నూలు నుండి అడ్వకేట్ మరియు ఆలిండియా హెరామం రైట్స్ మెంబరు పద్మజ ఇక్కడ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జండా వందనానికి ఆల్ ఇండియా ఓపెన్ అసోసియేషన్ షిప్ జి. గంగన్న తర్వాత ఆఫీసు సెక్రటరీ పని రావు, సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు, ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీనివాసులు, యోసేపు రవి పాల్గొన్నా రు..

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



మహనీయుల ఆశయ సాధనలో మనం ముందుకు సాగాలి

- కలెక్టర్ బంగ్లాలో పతాకావిష్కరణ చేసిన కలెక్టర్ గిరీషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించారని, వారి ఆశయ సాధనలో మనం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పిలుపునిచ్చారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఉదయం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టర్ బంగ్లాలో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం గావించిన తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ మిఠాయిలు పంపిణీ చేశారు. ఎందరో దేశభక్తుల ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మరియు సాధికారత అధికారి జాకీర్ హుస్సేన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట సేవల గుర్తింపే ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర-పీలేరు:-ఉద్యోగ నిర్వహణలో శాంతిభద్రతలు కాపాడడంలో తన కర్తవ్యాన్ని నిర్వహించిన పీలేరు అర్బన్ ఎస్ఐ. నరసింహుడుకు రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి,అన్నమయ్య జిల్లా ఎస్.పి.,గంగాధర్, కలెక్టర్ గిరీష చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంపత్రం అందుకున్నారు. అదేవిధంగా కార్మికా శాఖలో తమదైన శైలిలో ప్రభుత్వ పరంగా కార్మికుల గుర్తింపు, రాయితీలు, భీమా కలిపించడంలో లేబర్ అధికారి కె. అర్. ఆనంద్ బాబు కు రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి,అన్నమయ్య జిల్లా ఎస్.పి.,గంగాధర్, కలెక్టర్ గిరీష చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంపత్రం అందుకున్నారు. వీరి ఇరువురికి విశిష్ట సేవల గుర్తింపే ప్రశంస పత్రాలు అందుకున్నారు.

ఉత్తమ ప్రతిభకు అవార్డుతో సత్కారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని అనంతరాజుపేట గ్రామపంచాయితీ పరిధిలోని తంబిళ్లవారిపల్లి పిహెచ్ సి పరిధిలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కె.బాలకృష్ణంరాజుకు 77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం అన్నమయ్య జిల్లా కేంద్రంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య చేతులమీదుగా అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. బాలకృష్ణంరాజు కు అవార్డు రావడం పట్ల స్థానిక వైద్య సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేశారు.

వీరబల్లి మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వీరబల్లి : మండలంలో మంగళవారం 77వ స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని వీరబల్లిలో విద్యార్థులతో ర్యాలీ చేయించడమే కాకుండా ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను, ఎంపిడిఓ మల్లేశ్వరి, జెడ్పీటీసీ శివరాం, వైసీపీ నాయకుడు గాలివీటి. వీరనాగి రెడ్డి తో కలసి ఎగరవేశారు. అనంతరం గుర్రప్ప గారిపల్లె పంచాయతీలోని చమర్తి వాండ్ల పల్లె జిల్లా పరిషథ్ ఉన్నత పాఠశాలలో దక్షిత్ ఫౌండేషన్ యజమాని శ్రీరాములు రెడ్డి తన సొంత నిధులతో పాఠశాలలోని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం అదే పాఠశాలలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి రూ.50116లు అందించారు. అనంతరం గుర్రప్ప గారి పల్లె సచివాలయంలో సర్పంచ్ విజయ లక్ష్మితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఓదివీడు సచివాలయంలో ఆ పంచాయతీ సర్పంచ్ శంకరమ్మ,ఎంపీటీసీ శ్రీదేవి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎంపిడిఓ మల్లేశ్వరితో కలసి ఎగరవేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుబ్బరామరాజు ఓదివీడు సుబ్బరామరాజు, సర్పంచ్ నాగిరెడ్డి సింగిల్ విండో ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి, వి.ఆర్.డి.యస్ సురేంద్ర రెడ్డి, ఈపిఓఆర్డి రామచంద్రారెడ్డి, ఆయా సచివాలయాల సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

జమతే ఇస్లాం హింద్ స్టేట్ అధ్యక్షులు రఫిక్

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలం ఖండ్రిగ గ్రామంలో సోమవారం జమాతే ఇస్లామి హింద్ సంస్థ ఆధ్వర్యంలో 77 స్వాతంత్ర పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు రఫీక్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కులమతాలకు అతీతంగా అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్రమని నేడు సమాజంలో సమానత్వాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కరీముద్దీన్ సాహెబ్ స్టేట్ సెక్రెటరీ యాసిర్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యం.ఆజం అలీ ఖాన్ సర్ ఖాజి డాక్టర్ జలీల్ జిల్లా క్యాడర్ మహిళలు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయడం లేదు:సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అణగారిన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, క్రిస్టియన్ తదితర వర్గాల అభివృద్ధి కోసం కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు కృషి చేయడం లేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య తీవ్రంగా విమర్శించారు. 77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వాములకే స్వాతంత్ర్య వచ్చింది గానీ అణగారిన వర్గాలకు స్వాతంత్ర్య రాలేదన్నారు. భూస్వాములు అభివృద్ధి చెందారు, అణగారిన వర్గాలు అభివృద్ధి చెందలేదన్నారు. అణగారిన వర్గాల పేరు చెప్పుకుని వారి పేరుతో ప్రభుత్వ పథకాలు లబ్దిపొందుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం విడుదల అవుతున్న కోట్లాది రూపాయలు ఎటు పోతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. పొలం పనులలో దినసరి కూలీలుగా చెమటోడ్చి పని చేసినా తగిన ఫలితం రాలేదన్నారు.రెక్కాడితేకాని డొక్కాడని పరిస్థితి వీరిది.ప్రభుత్వ సాయం అందక ఎంతోమంది ఆర్థిక భాదలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణగారిన వర్గాల వారికి ఎక్కడ ఏఏ పంచాయతీలో ఎంత మంది ఎంత ఖర్చు పెట్టారో, ఎంత మందికి భూములు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి తుమ్మల కృష్ణచైతన్య, సీనియర్ నాయకులు ఎస్.యానాది, కోడూరు సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి. నాగమ్మ, మహిళ సమాఖ్య ఏరియా కార్యదర్శి మరస కృష్ణవేణి, డిహెచ్ పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.నాగేశ్వరరావు, ఏరియా అధ్యక్షులు మోడి శివయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జి.సుధాకర్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి సి.బాలసుబ్రమణ్యం, అధ్యక్షులు కళ్యాణ్, సుధీర్ సభ్యులు వినయ్, మారయ్య, కళ్యాణ్, వేదాంత్, రోజమ్మ హజమా పాల్గొని విజయవంతం చేశారు.

ఎందరో మహానుభావుల త్యాగఫలం స్వాతంత్రం: సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఎందరో మహానుభావుల త్యాగఫలం తోనే మనకు స్వాతంత్రం సిద్ధించందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మాజీ టిటిడి బోర్డు సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు మార్గంలోని టిడిపి కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు తన కార్యాలయంలో రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరినీ ఆహ్వానించి మువ్వన్నెల జెండా ఎగరవేసి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు ఖాదర్ హుస్సేన్, ఖాదర్ బాస్, కరామత్, వెల్డింగ్ రఫీ, మస్తాన్, నవాజ్, జమాల్, ఇంతియాజ్, మస్తాన్, మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి శ్రీనివాసులు, బడిశెట్టి రవి, ఆఫ్రోజ్, కేసి ప్రసాద్, మంత్రి రెడ్డయ్య, పిన్నం అశోక్, కిషోర్ చౌదరి, సాయిరాం రాజు, రామచంద్ర, చెన్నకృష్ణ నాయుడు, కోటి, మస్తాన్, నవాజ్, రిజ్వాన్, రఫీ, ముత్తుకూరు రఫీ, జమాల్, మహమ్మద్, గోపి, ఖాదర్ బాషా, రెడ్డి, సద్దాం, నాని, షకీర్, కిరణ్, ముషారఫ్, వాకా పవన్, బాబ్జి, టోపీవలి, మాభాష, సలీం, కాజా, ఖలీల్, మనోహర్, అబ్బవరం రెడ్డయ్య, తిరుపాల్, వరిగ మనోహర్, సహదేవ, నాగార్జున, షబ్బీర్, గోవర్ధన్, రమేష్ వరిగ, ఆంజనేయులు, కాటిమాయకుంట ప్రసాద్, కటారు శివ, నశ్రూ, ప్రవీణ్, నాగేంద్ర, సూరి, మహేష్, శరత్, చిన్నమండెం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మల్లికార్జున, రాంప్రసాద్ నాయుడు, ఆంజనేయులు, ఆంజనేయులు, సైపుల్ల,వాజిద్, తంజీర్, శంకర, తౌహీద్,ఖాదర్ బాషా, శ్రీనివాసులు నాయుడు, గాలివీడు టీడీపీ నాయకులు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, రామాంజనేయులు నాయుడు, జనార్దన్, శ్రీకాంత్, నరసింహనాయుడు, సూర్యనారాయణ, గోపాల్, వెంకటరమణ, రవి కుమార్, మహేంద్ర నాయుడు, గుడే నాగార్జున, సూరి, లవరాజు, మధు, నాగేంద్ర, విశ్వనాథ, రవి, రమణ, మన్నేరు రామాంజనేయులు పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా ఎంపీడీఓకు ప్రశంసా పత్రం

విశాలాంధ్ర-పీలేరు: అన్నమ య్య జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పీలేరు ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి ప్రశంసా పత్రం అందుకున్నారు. రాష్ట్రప్రభుత్వం అమలుపరుస్తున్న సన్క్షేమ పథకాలు లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది, వాలెంటీర్స్ ద్వారా అందజేయటంలో ఎంపీడీఓ కీలక పాత్ర వహించడం, ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడం లోను పీలేరు ఎంపీడీఓ మురళిమోహన్ రెడ్డి ఉద్యోగ విధి నిర్వహించడం వలన స్వాతంత్ర దినోత్సవంనాడు అవార్డుతోపాటు ప్రశంసపత్రం అందుకున్నారు.

కన్నుల పండువగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-జెండావిష్కరణ, జిల్లా అభివృద్ధి, ప్రశంసా పత్రాల పంపిణీలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష
- వేడుకలలో పాల్గొన్న మండలి డిప్యూటీ చైర్ పర్సన్, జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, ఎస్పీలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో అత్యంత వేడుకగా కన్నుల పండువగా ప్రారంభమై అందరి మన్ననలు, అభిమానాన్ని అందుకున్నాయి. మంగళవారం ఉదయం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండులో నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి చేతుల మీదుగా ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేసి సెల్యూట్ చేశారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ గిరీష, ఎస్పీ గంగాధర్ రావు, మండల డిప్యూటీ చైర్పర్సన్ జకియా ఖానం, జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసులు, మేడ మల్లికార్జున్ రెడ్డి, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫైయాజ్ భాషా, జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఏపీ ఎండిసి చైర్మన్ షమీమ్ అస్లాం లు పాల్గొన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పరిధిలోని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టరు గిరీష పి.ఎస్, ఎస్పీ గంగాధర రావులతో కలిసి పెరేడ్ మైదానాన్ని జిల్లా ఇంఛార్జి మంత్రి పరిశీలించారు.

సీనియర్ సిటిజన్లకు సత్కారం:

రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరుగుతున్న 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా... జిల్లా కలెక్టరు గిరీష పి.ఎస్, ఎస్పి గంగాధరరావు లతో కలిసి సీనియర్ సిటిజన్లు రామాపురం మండలం పొత్తుకూరుపల్లి వీరబల్లి రామన్న (85)మరియు అదే మండలం సుద్దమల్ల గ్రామానికి చెందిన సుద్ధమల్ల నాగమ్మ(85) లను జిల్లా ఇంఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఘనంగా సత్కరించారు.

120 మంది రాయచోటి శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్ వారు దేశమంటే మతం కాదు, మట్టి కాదోయ్ అంటూ చేసిన నృత్యం, కార్గిల్ వార్‌ను స్ఫురించేలా వీరోచితంగా పోరాడిన దేశ సైనిక పాటవాన్ని ప్రదర్శిస్తూ కలికిరి సైనిక్ స్కూల్ చేసిన నృత్యాలు దేశభక్తిని ప్రేరేపించాయి. మదనపల్లికి చెందిన పీపల్ ట్రీ స్కూల్ విద్యార్థులు స్వాతంత్ర సమర యోధులు, మహాత్ములను, మహనీయుల వేషధారణలతో చేసిన నృత్యం అందరిని ఆకట్టుకున్నాయి. కలికిరి సైనిక్ పాఠశాలకు ప్రథమ బహుమతి, మదనపల్లె పీపల్ ట్రీ స్కూలుకు ద్వితీయ బహుమతి, రాయచోటి శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్ వారికి తృతీయ బహుమతులను అందజేశారు. అనంతరం పోలీసు శాఖలో ఉత్తమ సేవలందిం చినందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అవార్డులు అందుకున్న పోలీసు శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేయడంతో పాటు, సేవ పతకం, ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో వివిధ ప్రభుత్వ శాఖలు సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటిం గ్ శాఖా, జిల్లా ఇంఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టరు, ఎస్పీ, జేసి, డిఆర్ఓ, ఆర్డీఓలు, జిల్లా అధికారులు తదితరులు సందర్శించారు. జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా పశుసంవర్ధక మరియు మత్స్యశాఖజిల్లా ఉద్యాన శాఖ జిల్లా నీటి యాజమాన్య సంస్థ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు మెప్మా జిల్లా గృహ నిర్మాణ శాఖ జిల్లా చేనేత మరియు జౌళి శాఖ జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖలు పాల్గొన్నారు.

ఆస్తుల పంపిణీ

రూ.1.12 కోట్ల విలువైన ఆస్తులను మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన స్టాళ్లను మంత్రి తదితరులు సందర్శించారు. అనంతరం రూ.1.12 కోట్ల విలువైన ఆస్తులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాలు ముగిశాయి.

మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు పోదాం :ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : మహనీయుల త్యాగఫలాలను నేడు మనం అనుభవిస్తున్నాం వారి ఆశయాలను కొనసాగిస్తూ ముందు కు పోదాం, స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తితో దేశ సేవకు పునరంకితం అవుదామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు.77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం తాహశీల్దార్ కార్యాలయం వద్ద తాహశీల్దారు బి రామమోహన్ అద్వర్యంలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు.వెలుగు కార్యాలయం వద్ద ఎంపిపి సింగమాల గంగాభవాని,రెవిన్యూ అధికారుల నుంచి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.తాహశీల్దారు మాట్లాడుతూ త్యాగ మూర్తులు కోరుకున్న సమాజాన్ని నిర్మించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. టౌన్ లో ఉన్న విగ్రహాలకు పూల మాలలు వేసి వారి త్యాగాలను స్మరించుకున్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద, విద్యా సంస్థల వద్ద,పార్టీ కార్యాలయలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు.టిఫెన్ ఏర్పాటు చేశారు.స్వీట్లు పంచి పెట్టారు.

స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టులది కీలక పాత్ర :సిపిఐ

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : స్వాతంత్ర్య పోరాటంలో భారత కమ్యూనిస్టు (సిపిఐ)పార్టీది కీలక పాత్ర అని చిట్వేల్ సిపిఐ మండల కార్యదర్శి టి.ప్రసాద్ పేర్కొన్నారు. 77 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం చిట్వేల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చి 77 సంవత్సరాలైన పేదలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు.పేదల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు.ప్రభుత్వాలు మారిన పేదల తల రాతలు మారలేదన్నారు. ఆటో యూనియన్ కార్యదర్శి తిప్పనమణి, అధ్యక్షులు వెంకటేష్, గిరిబాబు,నాని,రాజేష్, నరసింహ, మనోహర్, నరేష్,పెంచలయ్య, చంగల్ రాయుడు, సుబ్ర మణ్యం తదితరులు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర స్వేచ్ఛా ఫలాలను ఆస్వాదించడానికి ఈ రోజున మనకు సాధ్యం చేసిన త్యాగధనులను జ్ఞాపకం చేసుకునే గొప్ప రోజు అని కొనియాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనూష, డీన్ వెంకటసుబ్బయ్య, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ కస్తూరి, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాసులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాముల ఆనంద్ బాబుకి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర- సుండుపల్లె : రాయవరంకు చెందిన పాముల ఆనంద్ బాబుకు ఉత్తమ సేవా పుర స్కారం 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ సేవా పరిష్కారం మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నమయ్య జిల్లా కలెక్టర్ పి.వైస్ గిరీశ చేతుల మీదుగా అందుకున్నారు.

సంపూర్ణాభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర - రాజంపేట: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో సంపూర్ణాభివృద్ధే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్ కేంద్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, ఆర్డీవో రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనాన్ని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, ఆర్డీవో రామకృష్ణారెడ్డితో స్వీకరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉన్నతాధికారులకు, వివిధ శాఖల డివిజన్ అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి, డివిజన్ కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారాలు

విశాలాంధ్ర - రాజంపేట: వృత్తినే దైవంగా భావించి విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అటవీ శాఖ అధికారులకు మంగళవారం రాజంపేట పట్టణ కేంద్రంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భగా పి. వివేక్ ఐఎఫ్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించు కుంటూ దేశం యొక్క అభివృద్ధికి పాటుపడాలని , ప్రతి ఒకరు చిత్తశు ద్ధి తో పనిచేయాలని తద్వారా దేశాభివృద్ధికి తోడ్పాడాలని మరియు అటవీ అభివృద్ధికి మరియు అటవీ రక్షణకి ఉత్తమ సేవలు అందించిన సుమారు 60 మంది అటవీ సిబ్బందికి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ నారాయణ అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సేవా పథకం అందుకున్న దీప్లా నాయక్

విశాలాంధ్ర-సుండుపల్లె : సుండుపల్లె పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న దీప్లా నాయక్ కు మంగళవారం అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా సేవ పథకాన్ని అందుకున్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో 77వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల సందర్భంగా దీప్లా నాయక్‌కు అభినందించారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై, నాటు సారాపై, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడంలో వృత్తిరీత్యా ఉత్తమ సేవలు అందించిన దీప్లా నాయక్ ను కలెక్టర్ గిరీష, జడ్పీ చైర్మన్ ఆకే పార్టీ అమర్నాథరెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో అభినందించడం హర్షించదగ్గ విషయమని పోలీసు అధికారులు అభినందించారు. అలాగే సుండుపల్లె పోలీస్ సిబ్బంది ఆయన సేవలకు హర్షం వ్యక్తం చేశారు.

మాజీ సైనికుల సన్మాన కార్యక్రమంలో మంత్రి కాకాని

విశాలాంధ్ర రాయచోటి క్రైమ్ : మాజీ సైనికుల సంక్షేమానికి కృషి చేస్తామని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కలెక్టర్ గిరీషలు పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాయచోటి పట్టణ శివార్లలోని విఆర్ సిబిఎస్ఈ పాఠశాల ఆవరణంలో మంగళవారం విఆర్ విద్యాసంస్థల అధినేత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ సైనికుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణలో సైనికుల సేవలు అమోఘం, అభినందనీయమన్నారు.ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సైనికులకు ఇళ్ల పట్టాల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం నాడు మాజీ సైనికులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు.జిల్లా కలెక్టర్ గిరీష మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాజీ సైనికులకు ఇళ్ల పట్టాలను అందచేయడం జరుగుతుందన్నారు.అనంతరం

వంద మంది మాజీ సైనికులకు వి ఆర్ విద్యా సంస్థల అధినేత వి ఆర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,విప్ కొరముట్ల శ్రీనివాసులు,ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి,ఎం ఎల్ సి రామచంద్రా రెడ్డి,జిల్లా కలెక్టర్ గిరీష,జాయింట్ ఫర్మాన అహమ్మద్,ఎస్ పి గంగాధర్ రావులు కలసి దుస్సాలువతో సత్కరించి భరత మాత చిత్ర పటం,అశోక చక్రం,మెడల్ తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- మదనపల్లి: మదనపల్లె మిట్స్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నాదెళ్ల ద్వారకనాథ్, ప్రెసిడెంట్, ఆర్ ఆర్ ఆర్ అకాడమీ పథాక ఆవిష్కరణచేసారు. ముఖ్య అతిథి డాక్టర్ విఎస్ఎస్ కుమార్, చైర్మన్ యెన్ ఐటిటిఆర్, చెన్నై మాట్లాడుతూ టెక్నాలజీలో మనదేశం ఎంతో ముందు ఉందని, ప్రస్తుతం ఉన్న ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, బ్లాక్ చైన్ మొదలైన రంగాలలో అనేక పరిశోధనలు చేస్తున్నారని, విద్యార్థులు వీటిపై ద్రుష్టి పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, ఫిసికల్ డైరెక్టర్ దామోదరన్, యెన్.ఎస్.ఎస్ లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్ కుమార్, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్. సమీనా, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- రామసముద్రం: రామసముద్రం మండలంలో 77వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జడ్పీటిసి రామచంద్రారెడ్డి వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి కన్వీనర్ భాస్కర్ గౌడ్ ఎంపీడీవో నారాయణ స్వామి ఎంఈఓ హేమలత ఏపిఎం సుబ్రహ్మణ్యం ఏపీవో గౌరీ శంకర్ జెండా వందనం చేశారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ దైవ రాజన్ డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు జండా ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి జెండా ఆవిష్కరిం చారు. సింగల్ విండో కార్యాలయం వద్ద అధ్యక్షుడు కేశవరెడ్డి జెండా ఆవిష్కరించారు

మువ్వన్నెల జెండా రెపరెపలాడాలి

విఎస్ ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి మాధవి

విశాలాంధ్ర-పీలేరు: మువ్వన్నెల జెండా రెప, పలాడాలని విఎస్ ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి మాధవి పేర్కొన్నారు.స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పీలేరు లోని నాలుగు రోడ్ల కూడలిలోని గాంధీ సర్కిల్ వద్ద పీలేరు అర్బన్ సీఐ. వై. మోహన్ రెడ్డి,ఎస్ ఐ నరసింహుడు,ప్రముఖ విద్యా సంస్థలైన విఎస్ఎన్ సిద్ధార్థ, శ్రీ భువన విద్యాలయం, సాధన పాఠశాలల నుంచి విద్యార్థిని విద్యార్థులు యోగా డెమో పీవీయస్ లక్ష్మి, రాయల లక్ష్మి సుధాకర్ త్రివర్ణ పతాకం చేత పట్టుకొని మేరాభరత్ మహాన్ నినాదాలు చేశారు. అలాగే వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు మరియు అతిపెద్ద జెండా ప్రదర్శన గాంధీ విగ్రహానికి విద్యాసంస్థల అధినేత్రుల ద్వారా పూలమాలలు సమర్పించడం జరిగినది.

మేరా భారత్ మహాన్ నినాదాలతో దద్దరిలిన బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-పీలేరు:-మేరా భారత్ మహాన్ అనే నినాదలతో ముస్లిం మైనారిటీ కలికిరి జెఏసి అధ్యక్షుడు హనీఫ్ ఆధ్వర్యంలో న బైక్ ర్యాలీ దద్దరిలింది. కలికిరి పట్టణంలోని బి.డి కాలనీలో జెండా ఆవిష్కరణ అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు.హనీఫ్ నిర్వహిస్తున్న ర్యాలీ కీ పట్టణ ప్రముఖులు, యువత, విద్యార్థులు తమ సంఘీ భావన్ని తెలిపారు.ఈ సందర్భంగా యంగ్ స్టార్, యువకులు హనీఫ్ మాటలాడుతు 77 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్క రించు కొని హర్ ఘర్ తిరంగ భావనతో ఈ ర్యాలీ ద్వారా ప్రజలను చైతన్య పరచడమే తమ ప్రధాన ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సుబ హన్, ఎంపీటీసీ భోగేష్, జావీద్ వార్డు నెంబర్ అజేయ్, గెంగిరెడ్డి వార్డు నెంబర్ ఖాదర్ బాషా, జాకీర్, వార్డు నెంబర్ విశ్వనాథ్ మహబూబ్ బాషా, జహీద్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనం

విశాలాంధ్ర- మదనపల్లె రురల్ :భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనమని మదనపల్లి ఆర్డీఓ మురళి పేర్కొన్నారు ముందుగా ప్రజలకు ఆయన 77వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్లో దేశభక్తిని నింపేందుకు ఆజాదీకా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగా సంబరాలను నిర్వహిస్తోందన్నారు. విజయ భారతిస్కూల్ లోజెండా ఎగరవేసి ఉప న్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ భారతి స్కూల్ అధినేతసేతు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలును మనం జరుపుకుంటున్నామని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట త్రివర్ణ పతాకాన్ని ఎగురువేసి వందనం చేశారు. అనంతరం స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాల, నలంద విద్యానికేతన్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్తిని,విద్యార్థులతో కలిసి మువ్వన్నెల జెండా ఎగరవేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, దస్తగిరి, జగన్మోహన్ రెడ్డి,శంకర్ నాయుడు, వార్డు మెంబర్ వరుణ్ కుమార్, సైమన్, వైఎస్ఆర్సిపి నాయకులు రవి ఆచారి, జాకీర్, ఉప్పు శ్రీను,రాఘవ రెడ్డి, గోపాల్ నాయుడు,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నందలూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-నందలూరు :: భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా మండలంలోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణం నందు జూనియర్ సివిల్ జడ్జ కె.లతా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో మంది సమరయోధుల ప్రాణ త్యాగ ఫలితమే మనకు స్వాతంత్ర్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు, న్యాయవాదులు ఓవి క్రిష్ణారెడ్డి, హస్తవరం ఆనందకుమార్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి మేడా విజయభాస్కర రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీ సౌభాగ్యమ్మ, తాహసీల్దారు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన విస్టమ్ స్కూల్ నందు పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలోజాతీయ పతాకాన్ని ఎగురవేసి, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతగానో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ వలిమి రాధ, ఉపాధ్యాయులు చొక్కరాజు రవీంద్రరాజు, సుధాకర్, త్రివేణి, మస్తాని, పుష్ప, గాయత్రి, లక్ష్మి, వసంత తదితరులు పాల్గొన్నారు.

దారిపోయినది

తొండపు నాగేంద్ర తండ్రి తొండ పు వెంకట సుబ్బానాయుడు, డోర్ నెంబర్.3/140-2-1, వై బి ఎన్ పల్లి, రాజంపేట టౌన్ మరియు మండలం, వై ఎస్ ఆర్ కడప జిల్లా . నేను రాజంపేట పాత బస్టాండ్ నుండి వైబిఎస్‌పల్లికి ఆటోలో పోవుచుండగా నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ దారిపోయినది. పాస్‌పోర్ట్ నెంబర్ . బి 2230036. ఈ పాస్ పోర్ట్ ఎవ్వరికైనా దొరికిన యెడలపై అడ్రసుకు గాని లేదా క్రింది ఫోన్ నంబ రుకు గాని సంప్ర దించగలరు . తగిన పారితోషికం ఇవ్వబడును

ఫోన్ నెంబర్:9666939490

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లి: ఎంతోమంది మహనీయులు మహానుభావులు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి మన భారతదేశాన్ని విముక్తి చేసిన మహానుభావులకు మహనీయులకు అందరికీ నివాళులర్పిస్తూ మదనపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ మురళీకృష్ణ ప్రారంభించారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని వారి త్యాగ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని వారి వారి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే అదే నిజమైన దేశభక్తి అని తెలియజేస్తూ బాధ్యత కలిగిన మన పోలీసు శాఖ లోని ప్రతి ఒక్కరు కూడా ప్రజలకు తమ వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించాలని.అప్పుడే ప్రజలకు మనపై మరింత నమ్మకం పెరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ మురళీకృష్ణ పోలీస్ స్టేషన్ సిబ్బందికి , మహిళా సంరక్షణ పోలీసులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి జ్ఞాపికలు అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీకృష్ణయ్య ఎస్సైలు సుబ్బారెడ్డి శోభారాణి, ఏఎస్ఐలు ఇమామ్ సాహెబ్ వైవి రమణ, వి ఎస్ ఆర్ గ్రాండ్ అధినేత వి సుధాకర్ రెడ్డి, రాయల్ ఫుడ్ ఫర్నిచర్స్ అధినేత ప్యారే జాన్ వివేకానంద ఆశయం ఫౌండేషన్ ఫౌండర్ గుంపు భాను ప్రకాష్ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వై వెంకటరెడ్డి అధ్యక్షతన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. తొలుత 77వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రిన్సిపాల్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామరస్య స్ఫూర్తిని కొనసాగించాలని అలాగే రాజ్యాంగం దేశానికి మార్గదర్శక పత్రం వంటిదని మహిళలు ధైర్యంగా సవాళ్లను అదగమించాలని పేదరికం నుంచి ప్రజలకు బయటకు తీసుకొచ్చే విధంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఆయన ఉద్ఘాటించారు. భారతీయులందరూ సమాన అవకాశాలు హక్కులు విధులతో సమాన పౌరులని సామరస్యాలు సోదర భావంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. మువ్వెనల జెండా చూస్తే భారతీయుల హృదయం ఉప్పొంగి పోతుందని ప్రతి భారతీయుడికి అనేక గుర్తింపులు ఉంటాయని అయితే కులం, మతం, భాషా, ప్రాంతం కుటుంబం వృత్తికి అతీతంగా భారతదేశ పౌరుడిగా ఒక గుర్తింపు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. స్వాతంత్ర సమరయోధుల్లో బ్రిటిష్ వారిని అలనాటి నాయకులు అమరులై స్వాతంత్రాన్ని మన భారతదేశానికి తెచ్చి పెట్టారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత పక్కదోవ పడకుండా వారి అడుగుజాడల్లోనే నడవాలని ఆయన విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు.ప్రతి మనసులో ఇండియా ప్రతి ఇంటిలో భారతీయ జెండా (త్రివర్ణ పతాకం) ఎగురవేయాలని ఆయన అన్నారు. కుల,మత,ప్రాంతీయ తత్వాల కన్నా భారతీయతే గొప్పదని చాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పీలేరు: 77 ఏళ్ల స్వతంత్ర భారతమా మా బతుకులు గుడిసెలకే పరిమితమా అంటూ పీలేరు నియోజకవర్గం కె.వి.పల్లె మండలం కలికిరి వాండ్ల పల్లె గిరిజన గుడిసెలలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టీఎల్ వెంకటేష్ లు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా నుండి ఇద్దరు ముఖ్యమంత్రులు అయినప్పటికీ మరి ముఖ్యంగా నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పటికీ.. పీలేరు నియోజకవర్గంలో ఇంకా పూరి గుడిసెలలో ప్లాస్టిక్ సంచుల మధ్యలో బిక్కుబిక్కు మన ఆకలి కేకలతో కొట్టిమిట్లాడడం నాటి పాలకులు సిగ్గుతో తలదించుకోవాలని తెలిపారు. వైకాపా ప్రభుత్వం వచ్చినప్పటికీ నాలుగున్నర సంవత్సరల కాలంలో.. ఎంతోమందికి పక్కా గృహాలు ఇచ్చామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మరి ఎందుకు ఈ గిరిజన బిడ్డలకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గిరిజనులు వేసుకున్న గుడిసెలను దౌర్జన్యంగా రౌడీ అల్లరి మూకలు పెరికివేస్తే.. పేద ప్రజానీకానికి అండగా నిలబడవలసిన పోలీసులు.. పైగా పేద ప్రజానీకానికి ఇబ్బందులు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా గిరిజన బిడ్డలకు పక్కా గృహాలు నిర్మించకపోతే కమ్యూనిస్టు పార్టీగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజనలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలంలో77 స్వాతంత్ర సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సీతమ్మ తరిగొండ జడ్పీ హైస్కూల్లో జడ్పిటిసి ముక్తార్ సమీన్ సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ నక్క చంద్రశేఖర్ శేఖర్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఖాజాబీ జాతీయ జెండాలను ఎగురవేశారు జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర అమరవీరుల త్యాగాలను గుర్తు చేశారు వివిధ పాఠశాల విద్యార్థులు స్థానిక బస్టాండులో స్వాతంత్ర సమరయోధుల వేషాలు ఆకట్టుకున్నాయి తరిగొండ పాఠశాల 2003 బ్యాచ్ సంవత్సర విద్యార్థులు 9000 రూపాయలను 2023 సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర ఆర్ బి కే చైర్మన్ జయచంద్ర రెడ్డి హౌస్ ఫర్ చైర్మన్ నక్క గోపి ఎంపీడీవో వెంకటేశ్వర్లు నాగ శివారెడ్డి రెడ్డికుమార్ నక్క మధు ప్రకాష్ రెడ్డి ఎంపీటీసీ ఖదీర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: స్వాస్థ్య ఆసుపత్రుల ముఖ్య కార్య నిర్వహణాధికారి డా.శ్రీనివాస్ సారధ్యంలో భారత మువ్వన్నెల పతాకావిష్కరణ తరువాత, వారు ఆధ్యాత్మిక గురువులు ఎం. స్ఫూర్తితో నిర్వహించిన ఈ “వాకథాన్” నడక కార్యక్రమం లో వారి ఉద్యోగులతో బాటు, సత్సంగ్ విద్యాలయ విద్యార్థులు, ఉపాధ్యాయులు అలాగే సత్సంగ్ ఫౌండేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో 76 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీధర్ హాజరయ్యారు .పంద్రాగస్టు వేడుకలలో భాగంగా కళాశాల ఆవరణలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు . ఈ సందర్భంగా ప్రొఫెసర్ మురళీధర్ మాట్లాడుతూ కళాశాల అధ్యాప కులకు ,విద్యార్థిని విద్యార్థులకు, సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్సింగ్ ,ఝాన్సీ లక్ష్మీ బాయ్ వంటి ఎందరో ప్రాణత్యాగమే నేడు స్వేచ్ఛా వాయువుల స్వతంత్ర భారతదేశం అని అభిప్రాయపడ్డారు . స్వాతంత్ర్యానంతరం భారత దేశం విద్య, వైద్య, వ్యవసాయ, శాస్త్ర, సాంకేతిక మరియు అంతరిక్ష పరిశోధనలలో ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరుకుని పేదరికం, నిరక్షరాస్యత గణనీయంగా తగ్గి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడి తద్వారా ఆర్థిక అసమానతలు తొలగాయాని పేర్కొన్నారు . అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాధ్యతలను స్వీకరించి అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని తద్వారా ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడుతోందని తెలిపారు . పంద్రాగస్టు వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికలను మరియు ప్రశంస పత్రాలను స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రేమాలయంలో అన్నదానం

విశాలాంధ్ర - రామాపురం : ప్రేమాలయంలోని వృద్ధులకు అన్నదానం చేయడంలో సంతోషంతో పాటు సంతృప్తి కలదని విఆర్ డీఎస్ సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బండపల్లి సమీపంలోని ప్రేమాలయం మంగళవారం వీరబల్లికి చెందిన శ్రీ దుగ్గనపల్లి కృష్ణారెడ్డి డిగ్రీ కళాశాల వ్యవస్థాపకుడు క్రిష్ణారెడ్డి పంచమ వర్ధంతిని పురస్కరించుకుని వారి కుమారుడు సురేంద్రరెడ్డి విఆర్డీఎస్ ఆధ్వర్యంలో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో వంద మంది వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నం పెట్టడం చాలా సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఆనందం అనేది వ్యక్తుల ద్వార, వస్తువుల ద్వార రాదు. మీరు ఇతరులకు సహాయం చేయడం ద్వారానే వస్తుంది. ప్రతి ఒక్కరూ జీవితంలో సంతృప్తిగా ఉంటూ నలుగురికి సహాయం చేస్తూ నలుగురికి ఉపయోగపడే పనులు చేస్తూ ఆనందంగా గడపడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ దేవనాద్ రెడ్డి, సిమెంట్ డీలర్ చలమా రెడ్డి, భాస్కర్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

సివిల్ సప్లయ్స్ హమాలీలకు ప్రతి నెలా 10వ తేదీ లోపు బిల్లులు చెల్లించాలి

- సివిల్ సప్లయ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర వ్యాపితంగా సివిల్ సప్లయ్ హమాలీలకు ప్రతి నెల 10వ తేదీలోపు బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సివిల్ సప్లయ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. మంగళవారం రాయచోటి ఎన్జీవో హోంలో అన్నమయ్య జిల్లా సివిల్ సప్లయ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశం కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఈపిఎఫ్ లేని హమాలీలకు ఈఫిఎఫ్ నమోదు చేయాలని కోరారు.ప్రతి నెల 10వ తేదీలోపు బిల్లులు చెల్లించాలని ఆందోళనలు చేపట్టిన అధికారులు బిల్లులు చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు . సివిల్ సప్లయ్స్ హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. హమాలీలకు యూనిఫాం కుట్టుకూలి ధసరా బోనస్ ఇవ్వాలన్నారు.సివిల్ సప్లయ్స్ హమాలీల సమస్యలు పరిష్కారం కోసం అమాలీలందరూ ఐక్యంగా ఉద్యమించి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు దేశంలో రాష్ట్రంలో ఉన్న పాలక ప్రభుత్వాలు కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా కార్మిక వర్గం సాధించుకున్న హక్కులు సౌకర్యాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయిని కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మరో స్వతంత్ర పోరాటానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ , కార్యదర్శి గంగాధర్ ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య సీనియర్ నాయకుడు వెంకటేశు తదితరులు సివిల్ సప్లయ్ హమాలీలు అయూబ్ భాషా,వీరాంజనేయులు శ్రీహరి, సూరి, ప్రభాకర్, వేంకటపతి,రమణ, తదితరులు పాల్గొన్నారు

పంచాయతీని ప్రగతి పదంలో నడిపిద్దాం

విశాలాంధ్ర -రాజంపేట: స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో కొల్లా వారి పల్లి గ్రామపంచాయతీనీ ప్రగతి పదంలో నడిపించేందుకు అధికారులు కృషి చేయాలని సర్పంచ్ మలగాసి మల్లేష్ అన్నారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళు లర్పించారు. అనంతరం కొల్లావారిపల్లి పంచాయతీ నందు పనిచేస్తున్నటువంటి అంగన్వాడి హెల్పర్లకు, సచివాలయ స్వీపర్ కు బియ్యం ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వైస్ ప్రెసిడెంట్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూ అక్రమాలను నిరూపిస్తాం..!

మేడాకు సవాల్ విసిరిన బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వారి సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న పత్రికా స్వేచ్ఛను విమర్శించే హక్కు ప్రపంచంలో ఎవరికీ కూడా లేదని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు తెలిపారు. మంగళవారం టీడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కాళ్ళ మీద పడి టిక్కెట్ తెచ్చుకొని తెలుగుదేశం పార్టీ తరపున మొట్టమొదటిగా ఎమ్మెల్యేగా గెలిచి మా పార్టీ ద్వారానే రాజంపేట ను అభివృద్ధి చేసి మళ్లీ మా నాయకుడు చంద్రబాబు నాయుడు పై విమర్శలు చేస్తుండటం చూస్తుంటే తల్లిపాలు తాగి తల్లి రొమ్మునే గుద్దినట్లు విధంగా, తిన్నింటి వాసాలను లెక్కపెట్టిన అన్న చందంగా ఉందని ఇది మేడాకు ఎంత మాత్రం తగదని దుయ్యబట్టారు., వెంటనే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి పత్రికాపై స్వేచ్ఛ హరించే విధంగా విమర్శలు చేసినందుకు మీడియా సంస్థల ప్రతినిధులకు బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే గా ఉంటూ ల్యాండ్, సాండ్, వైను, మైను, ఎర్రచందనం లాంటి అక్రమాలకు పాల్పడుతూ రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ ఎదురు తిరిగిన ప్రతిపక్షాల నాయకుల, అమాయక ప్రజలుపై అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరిస్తున్న విషయాలను మీడియా వెలుగులోకి తీసుకొస్తే అది జీర్ణించుకోలేక మీడియాపై తీవ్ర విమర్శలు గుప్పించడం నీకు సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. దమ్ముంటే నీవు నిజాయితీపరుడువే అయితే మీ అవినీతిని వెలుగులోకి తెచ్చిన మీడియా సంస్థలపై పరువు నష్టం దావా వేసుకోవాలన్నారు. బహిరంగంగా నోరు ఉంది కదా అని నీకు ఇష్టం వచ్చినట్లు తీవ్ర పదజాలంతో మీడియాను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని దీనికి త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి నీకు దమ్ము ధైర్యం ఉంటే మీ కుటుంబసభ్యులు మీరు ఆక్రమించుకున్న భూములన్నిటిని వెంటనే ప్రభుత్వానికి అప్పజెప్పి ఆ భూములన్నిటిని పేదలకు పంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.రాజంపేట అసెంబ్లీకి టీడిపి తరఫున అభ్యర్థులే రా అంటున్నావు కదా మీ మీ ఇంట్లోనే ఉండే వ్యక్తి టీడీపీ గూటికి చేరి మీ అక్రమాలను బహిరంగంగా బయటపెట్టి ఎమ్మెల్యే రాజంపేట సర్వనాశనం చేశారంటూ తీవ్ర విమర్శలు చేసిన విషయం వీడియోలను చూడలేదా పంపించమంటావా అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు విలువైన బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వ మెయిన్ స్కూల్ లోని విద్యార్థి విద్యార్థులకు 77 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆటల పోటీలు,ఎస్సే కాంపిటీషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు కోడూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విలువైన జాతీయ జెండాలు, పాకెట్ బ్యాడ్జీలు, చాక్లెట్ లు అందజేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు.గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బి.నారాయణ, ఉపాధ్యాయులు పి.కళావతి, ఒ.రాజన్న, బి.రాజగోపాల్, ఎం.నరసింహులు, మస్తాన్ భాష, కిరణ్, గంగాధర్, వాసవి క్లబ్ అధ్యక్షులు గాధంశెట్టి సుమన్ కుమార్, కోశాధికారి తిరునామాల కుమార్, జనరల్ సెక్రెటరీ తిరునామాల సత్యనారాయణ, గౌరవ సభ్యులు కామిశెట్టి గోపి, గర్రె సత్యనారాయణ, నరసయ్య, చెక్క అశోక్ కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విశాలాంధ్ర-సుండుపల్లె : 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మువ్వన్నెల జెండా మండల వ్యాప్తంగా పలు కార్యాలయాల్లో పాఠశాలల్లో రెప రెప లాడింది తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో రామచంద్ర, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ రమణ, మండల సబ్స్టేషన్ విద్యుత్ శాఖ ఏ ఈ రమేష్ బాబు,మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ రవీంద్రనాయక్ సుండుపల్లి ఆరిజన్ స్కూల్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్, ఎంకేఆర్ జూనియర్ కళాశాల తోపాటు శారదా ఉన్నత పాఠశాలలో మాజీ జడ్పిటిసి జయమ్మ పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శిలు గ్రామాలలో విఆర్వోలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఎగరవేసి స్వాతంత్ర సమరయోధుల వారి త్యాగ ఫలితాల గురించి కొనియాడారు.

ప్రతిభకు పురస్కారం

విశాలాంధ్ర -రాజంపేట: వృత్తినే దైవంగా భావించి సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేసిన ఉద్యోగులకు 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రమైన రాయచోటి కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో జిల్లా ఇన్చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి ఎస్ గిరీష, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిభకు పురస్కారాలు అందజేశారు. ఈ పురస్కారాలలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఐ సి టి సి భాగంలో కౌన్సిలర్ గా పని చేసిన పల్లపు వెంకటసుబ్బయ్య చేసిన సేవలకు ఉత్తమ ప్రశంసాపత్రాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పిఎస్ గిరిష అందజేశారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ఎయిడ్స్ రోగులకు మెరుగైన సేవలు అందిస్తానన్నారు.

దేశభక్తి స్ఫూర్తి... క్రమశిక్షణ అంకితభావంతో పారదర్శకమైన సేవలందించాలి: జేసీ

"**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** దేశభక్తి స్ఫూర్తితో... క్రమశిక్షణ అంకితభావంతో పారదర్శకమైన సేవలందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం ఉదయం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ఎందరో మహనీయుల త్యాగ ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. దేశ స్వాతంత్రం కోసం త్యాగం చేసిన ఎందరో మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాలను, లక్ష్యాలను స్వీకరించి దేశభక్తి స్ఫూర్తితో అదే బాటలో పయనించి భరత జాతి గర్వపడేలా దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దేశం మనకేమిచ్చిందని ఆలోచించకుండా దేశానికి మనం ఏమి చేశామని ఒక మంచి ఆలోచనతో దేశ పౌరులుగా భారతదేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు అంకితభావంతో కృషి చేయాలన్నారు. బ్రిటిష్ దాస్యశృంఖలాల నుంచి విముక్తి కావడమే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు కాదని, అట్టడుగు వర్గాలు అందరూ అభివృద్ధి చెందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అన్నారు. కార్యక్రమానికి ముందు జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, సమాచార శాఖ డిఐపిఆర్ఓ భరత్ కుమార్ రెడ్డి, డిపిఆర్ఓ పురుషోత్తం, సీపీఓ కృషా నాయక్, సర్వే శాఖ ఏడి జయరాజ్, టూరిజం అధికారి నాగభూషణం, కలెక్టరేట్లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ సేవలో సైనికుల కృషి అమోఘం

- మాజీ సైనికుల సంక్షేమానికి కృషికి..
- మాజీ సైనికులుకు సన్మాన కార్యక్రమంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ గిరీష

విశాలాంధ్ర-రాయచోటి: మాజీ సైనికుల సంక్షేమానికి కృషి చేస్తామని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాయచోటి పట్టణ శివార్లలోని వి ఆర్ సి బి ఎస్ ఈ పాఠశాల ఆవరణలో వి ఆర్ విద్యాసంస్థల అధినేత వి ఆర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మాజీ సైనికులుకు సన్మాన కార్యక్రమంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, విప్ కొరముట్ల శ్రీనివాసులు,ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి, ఎం ఎల్ సి రామచంద్రా రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష , జాయింట్ ఫర్మాన అహమ్మద్ ,ఎస్ పి గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కాకని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణలో సైనికుల సేవలు అమోఘం,అభినందనీయమన్నారు.ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సైనికులకు ఇళ్ల పట్టాల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లా మన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు మాజీ సైనికులుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినంద నీయమ న్నారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాజీ సైనికులుకు ఇళ్ల పట్టాలను అందచేయడం జరుగుతుందన్నారు. మాజీ సైనికులు వంద మందికి సన్మానం: మాజీ సైనికులు వంద మందికి వి ఆర్ విద్యా సంస్థల అధినేత వి ఆర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, విప్ కొరముట్ల శ్రీనివాసులు,ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి, ఎం ఎల్ సి రామచంద్రా రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష , జాయింట్ ఫర్మాన అహమ్మద్ ,ఎస్ పి గంగాధర్ రావులు కలసి దుస్సాలువతో సత్కరించి భరత మాత చిత్ర పటం, అశోక చక్రం తో మెడల్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం

విశాలాంధ్ర -రాజంపేట: వృత్తినే దైవంగా భావించి విధి నిర్వహణలో అంకిత భవంతో పనిచేసిన అధికారులకు మంగళవారం అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటి కలెక్టరేట్ ప్రాంగణంలో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీష ఆధ్వర్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అందులో భాగంగానే రాజంపేట ఉద్యాన శాఖలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ ఉద్యాన అధికారిగా జి. సురేష్ బాబుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పిఎస్ గిరిశా చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా రైతులకు తను చేసిన సేవలను గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా రైతులకు అన్ని విధాలుగా సేవలందిస్తానని తెలిపారు.

స్వాతంత్ర భారతావనిలో మహిళలకు రక్షణ కరువు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలలో బంగ్లా రోడ్డు సమీపంలోనే గాంధీ విగ్రహం వద్ద మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకిస్తూ," స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, హింస లేని జీవితం మహిళలకు కావాలని కోరుతూ" మహాత్మా గాంధీ విగ్రహాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సరోజమ్మ మర్రి సుమిత్ర జిల్లా నాయకురాలు అరుణ సంపూర్ణ సునీత సుబ్బమ్మ మల్లికా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ కడప నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రకాష్ నగర్ లోని ఏపీపీఎఫ్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు రెవ. డా. మల్లెం విజయ భాస్కర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దైవ వర్తమానం పాస్టర్ రవికుమార్ అందించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత ఏపీపీఎఫ్ నగర కమిటీ జనరల్ సెక్రెటరీ కే దేవిడ్ రాజు వహించారు. కే బాబుని సన్మానించారు. నగర అధ్యక్షులు పాస్టర్ సుధీర్ ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ కే. శామ్యూల్ బాబు, దేవన్న, ఏపీపీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ శేఖర్, జిల్లా జాయింట్ సెక్రెటరీ సందీప్ రాజ్, సిహెచ్ ప్రభాకర్, కస్తూరి సుధాకర్ ,జాన్ తిమోతి,జాన్సన్, అబ్రహం, విజయ్ కుమార్, పుష్పరాజ్, మహిళా కమిటీ. సుశీల రూతు, అమ్ములు, భారతమ్మ, రాజకుమారి, పుష్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీలలోని పాఠశాలల్లో, పంచాయతీ కార్యాలయాల్లో సోమవారం జాతీయ జెండా రెపరెపలాడింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వెంకటమ్మ, ఏఓ కార్యాలయంలో ఏఓ రమేష్ రెడ్డి, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ కళావతి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ మధుశేఖర్, పోలీసు స్టేషన్లో ఎస్సై లక్ష్మినారాయణ, కోర్టులో జడ్జి శ్రీనివాసకళ్యాణ్, వటం మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ దీపం లక్ష్మీదేవి, పశువుల ఆసుపత్రిలో ఏడీ లక్ష్మీదేవి, జెడ్పీ హైస్కూల్లో కమిటీ చైర్మన్ మునిస్వామి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారు లక్ష్మీదేవి, ఉప ఖజానా కార్యాలయంలో ఎస్టీఓ క్రిష్ణమూర్తి, ఉపాధిలో ఏపీఓ శైలజ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం వెంకటేష్, సిద్దవటం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నాగరాణి, పెద్దపల్లెలో సర్పంచ్ తుర్రా చిన్నక్క, నేకనాపురంలో సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, మిట్టపల్లె ఎంపీపీ స్కూల్లో ఉపాధ్యాయుడు ఓబయ్య, మరికొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్ఎంలు, ప్రవేటు పాఠశాలలో ఆయా యాజమాన్యం జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనస్వీకారం చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జవహర్ బాబు, ఈఓపీఆర్డీ పులిరామ్ సింగ్, ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సయ్యద్ నూర్, కె.వి. సుబ్బయ్య, మార్కెట్ కమిటీ కార్యదర్శి సుజాత, మాజీ సర్పంచ్ కే.వి సుబ్బయ్య, కొత్తమద్ది ప్రదీప్ సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మురళీ, మిట్టపల్లికు చెందిన జగదీష్ నాయుడు, రమణ, కదిరి నాయుడు, స్థానిక ప్రజలు తదిరతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని కాగితలపెంటలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా వైయస్ఆర్సీపీ కడప నియోజకవర్గ సీనియర్ నేత రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్, 33 వ డివిజన్ కార్పొరేటర్ చాక్లెట్ గౌస్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ ఆలీం కోర్సు ను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులను అభినందించి, వారికి పట్టాలను అందజేశారు.అనంతరం స్వాతంత్రం యొక్క విశిష్టతను, అమరవీరుల త్యాగాలను ప్రసంగించి విద్యార్థులను చైతన్యపరిచారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు చదువుకుని మంచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం అందిస్తున్నట్లుగానే దేశంలోనే ప్రతి రాష్ట్రం అందిస్తే ప్రతి ఒక్కరు విద్యావంతులై దేశానికి మరింతగా పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహమూద్ ఇస్లామిక్ స్కూల్ హెడ్మాస్టర్, అధ్యాపకులు, విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధుల కృషి స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర -రాజంపేట: భారతదేశ స్వాతంత్రం కోసం సమరయోధులు చేసిన కృషి స్ఫూర్తిదాయకమని, ప్రతి విద్యార్థి దేశ నాయకులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల కరస్పాండెంట్ నందకిషోర్ గౌడ్ అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 100 అడుగుల జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వతంత్ర సమరయోధులైన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు అన్నారు. వారు అందించిన స్వాతంత్ర ఫలాలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు కాలేషా విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రామాపురం : ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మనం ఘనంగా జరుపుకుంటున్నామని మాజీ ఎమ్మెల్యే గడిగోటమోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జెండా వందనం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ల ఆయా గ్రామాల సర్పంచులు సచివాలయ సిబ్బంది త్రివర్ణ పతాకం ఎగరవేసి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి గారు మాజీ ఎంపీపీ మండల కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి జెడ్పిటిసి మాసన వెంకటరమణ వైయస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి గ్రామ సర్పంచు అయోధ్యపురం అయోధ్యపురం నాగభూషణ్ రెడ్డి, వడ్డెర సంఘం డైరెక్టర్ ఆంజనేయులు ఎంపీడీవో హైదరవల్లి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని తిరుపతి రోడ్డులో ఇండియన్ గ్యాస్ పక్కన ఉన్నటువంటి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జనసేన నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఎందరో వీర మహానుభావులు త్యాగ ఫలితాల వల్ల మనకు ఈరోజు స్వాతంత్రం వచ్చిందన్నారు. 77 సంవత్సరాలు అవుతున్న స్వాతంత్రం వచ్చి ఇప్పటికీ కూడా ప్రజలు ఎక్కడ కూడా స్వాతంత్రంగా జీవించలేదని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, కడప జిల్లా లీగల్సెల్ ఉపాధ్యక్షులు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయకులు కోలాటం హరి, సంద్యాల హరి, బాల సాయి,భాస్కర పంతులు, వెంకటయ్య,వెంకటేశ్వరరావు, ఆచారి, గోపి, పోలిశెట్టి శ్రీనివాసులు, జనసేన వీర మహిళలు పోలిశెట్టి రజిత, జడ్డా శిరీష, మాధవి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సుండుపల్లె : మండల కేంద్రంలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను తెలుగుదేశం పార్టీ సుండుపల్లె మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బీసీ రాష్ట్ర సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు మండల అధ్యక్షులు కళ్ళే రెడ్డప్ప జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవం యొక్క విశిష్టతను గురించి పలువురు నేతలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రధాన కార్యదర్శి ,ప్రసాద్ రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనారిటీ నాయకులు మేకల మహబూబ్ బాషా, దామోదర్ నాయుడు, చెన్నం శెట్టి వెంకటరమణ చెన్నం శెట్టి రామానుజులు ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక మండలప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిలు ఎంపీపీ పద్మావతమ్మ,మైనారిటీ నాయకులు ఎస్. ఖాదర్ మొహిద్దీన్,జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి, సచివాలయంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ జండా వందనం స్వీకరించారు.మండలంలో ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలు,సచివాలయాలు,గ్రామ పంచాయతీల పరిధిలో సచివాలయాలు,పోలీస్ స్టేషన్,వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు.స్వతంత్ర దినోత్సవం గురించి పలువురు వక్తలు ప్రసంగిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహాత్ములందరినీ స్మరించుకుంటూ త్యాగధనుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని ఆకాంక్షించారు.

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విఎస్ అమీర్బాబు త్రివర్ణ పతాకాన్ని జెండా లాగి వందన సమర్పణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం అనేది ఎందరో మహానుభావులు త్యాగాలు అలుపెరుగని శాంతియుత పోరాటాల ఫలితమే నేడు మనం స్వేచ్ఛగా జీవించ గలుగుతున్నామని నేడు వారందరిని స్మరించుకుంటూ స్వతంత్ర దినోత్సవం కుల మతాలకు అతీతంగా ప్రతి భారతీయని బాధ్యతగా ఇచ్చింది నాటి తరం.. ఆ భాద్యతను, భారతీయతను నేటి తరం మరింత బలంగా తీర్చిదిద్ది, ప్రపంచ పటంలో భారతదేశాన్ని అగ్ర స్థానంలో ఉంచినపుడే, మనం పీలుస్తున్న ఈ స్వేచ్ఛవాయువుల కోసం అమరులైన ఎందరో వీరులకు మనం నిజమైన నివాళి అందించినవాళ్లము అవుతాము. దీనికోసంలి వందేమాతరం నినాదంగా ముందుకు సాగాలి నేటి తరం అని కోరుకుంటూ అందరికీ 77 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అమీర్బాబు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ గోవర్ధన్ రెడ్డి బి హరి ప్రసాద్ మాజీ రీజినల్ ఆర్టీసీ చైర్మన్ రెడ్యేం వెంకటసుబ్బారెడ్డి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ జలతోటి జయకుమార్ జిలాని భాష యాటగిరి రాంప్రసాద్ బుర్రి రెడ్డయ్య యాదవ్ బండి జయ శేఖర్ కొమ్మలపాటి సురేష్ సుబ్బరాయుడు మేకల వెంకటేష్ యాదవ్ కువైట్ ఎన్నారై మైనార్టీ విభాగం నాయకుడు షేక్ రహమతుల్లా ఆవుల వేంకటెసు ఖాజ శ్రీనివాసులు జనార్దన్ రెడ్డి భరత్ కుమార్ వరద కిరణ్ మురికినాటి రామాంజనేయులు ప్రేమ్ కుమార్, తెలుగు మహిళలు మురికినాటి సునీత వరదా పార్వతీ కళావతి తదితరులు ఉన్నారు.

చదువు ఉన్నత శిఖరాలకు తీసుకుపోతుంది..

పూర్వవిద్యార్థి డీఎస్పీ లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : చదువు జ్ఞాన నిధి అని చదువుతో వ్యక్తి గౌరవం పెరుగుతుందని ఉన్నత శిఖరాలకు తీసుకుపోతుందని పూర్వ విద్యార్థి డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఒంటిమిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయులు దాది ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి డీఎస్పీ లక్ష్మీనారాయణ, పూర్వ విద్యార్థులైన హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజర్స్ పలుకూరి రమణ, మాధవరెడ్డి, శ్రీమణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ అజ్మతుల్లా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుకొని కష్టపడి తల్లిదండ్రులకు, స్కూలుకు, గురువులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు డీఎస్పీ లక్ష్మీనారాయణ ఆర్థికసాయంతో రూ.12వేలు విలువ చేసే పుస్తకాలను బహుమతిగా అందజేశారు. విద్యార్థులు డీఎస్పీ

లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యాకమిటీ చైర్మన్ షేక్ అజ్మతుల్లా 2023-24 సంవత్సరానికి టెన్త్ లో మొదటి బహుమతి గెలుచుకున్న వారికి రూ.10వేలు, ద్వితీయ బహుమతి గెలుచుకున్న వారికి రూ.5వేలు అందజేస్తానని ఆయన ప్రకటించారు. దీనికి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యాధికారిగా జాబిలి ప్రసన్న

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని పెద్దచెప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారిగా జాబిల్లి ప్రసన్న వైద్య సేవలు అందించగా అందులో భాగంగా స్వతంత్ర దినోత్సవ పునస్కరించుకొని కడప వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ భవనం నందున జిల్లా వైద్య అధికారి కె.నాగరాజు చేతుల మీదుగా ఉత్తమ వైద్య అధికారిని పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా వైద్య అధికారిని మాట్లాడుతూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.